ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

మంగళవారం 18 జూన్ 2024



పాడి రైతులకు దిగాలు! 7లో..
● రోజు రోజుకూ తగ్గుతున్న ఆవు పాల ధరలు

పల్లె దవాఖానా పనులకు సుస్తీ..! 8లో..
● ఏడాది దాటినా పూర్తికాని భవనాలు

సమస్యలు పరిష్కారమయ్యేనా..?



- ● జిల్లాలో ఎక్కడి అభివృద్ధి అక్కడే...
- ● ముంచుకొస్తున్న ముంపు కష్టాలు, సీజనల్ జ్వరాలు
- ● కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- ● ఎన్నికల కోడ్ ముగిసినా..జోరందుకోని అభివృద్ధి పనులు

జగిత్యాల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు ప్రధాన సమస్యలు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు. కొన్ని నెలలుగా జిల్లాలో ఎక్కడి అభివృద్ధి అక్కడే ఆగిపోయింది. ప్రస్తుతం వర్షాకాలం ప్రా రంభం కావడంతో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి వంటి ప్రధాన పట్టణాలతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ముంపు కష్టాలు ముంచు కొస్తున్నాయి. దీనికి తోడు సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది. మరో వైపు అధికార యంత్రాంగం సైతం గాడి తప్పుతోంది. ఇటీవల ఓ జిల్లా స్థాయి అధికారి సస్పెండ్ కావడం, మరో జిల్లా స్థాయి అధికారి ఓ కేసులో ఇరుక్కొని దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో పాటు జిల్లా కేంద్రమైన జగిత్యాల మున్సిపల్‌లో అస్తవ్యస్తంగా అధికారుల పనితీరు జరుగుతోంది. ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్య క్రమాల జోరు కనిపించడం లేదు. జిల్లా వాసులు ఎదుర్కొంటున్న సమస్య లకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందానన్న చర్చలు చోటుచేసుకుంటున్నాయి...

గాడి తప్పిన ప్రభుత్వ యంత్రాంగం...

జిల్లాలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ సరిగా లేక పోవడంతో పలు శాఖలు గాడి తప్పాయి. మరో వైపు కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిన్న రాజకీయ పార్టీలను, జిల్లా నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుం టూ అధికారులు పనిచేయాల్సి వస్తోంది. వీటన్నింటితో పాటు రానున్న పంచాయతీ, జిల్లా, మండల పరిషత్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం వంటి పనులు చేయాల్సి ఉంటుంది. జిల్లా మత్స్య శాఖ అధికారిగా పనిచేస్తున్న నరేశ్ ఇటీవల పలు ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయ్యారు. అతని స్థానంలో సిరిసిల్ల మత్స్య శాఖ అధికారిని ఇన్‌చార్జిగా ఉన్నతాధికారులు ని యమించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పుప్పాల శ్రీధర్‌పై ఓ పిర్యాదుపై ఇటీవల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో డీఎంహెచ్‌వో శ్రీధర్ కొన్ని రోజులుగా సెలవుల్లో ఉంటున్నారు. ఆయన స్థానంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సమియోద్దిన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగిం చారు. అదేవిదంగా జిల్లా ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణను ఉన్నతాధికారులు ఆకస్మికంగా బదిలీ చేసి ఆయన స్థానంలో జిల్లా ఎస్‌సీ సంక్షేమ అధికారి రాజుకుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. పలు రాజకీయ కారణాల వల్ల ఈడీ లక్ష్మీనారా యణపై బదిలీ వేటు పడ్డట్లు అధికార వర్గాల్లో చర్చలు చోటు చేసుకుంటున్నాయి. జగిత్యాల మున్సిపల్ కమిషనర్ అనిల్, రెవెన్యూ అధికారి ప్రసాద్‌లపై ఓ అక్రమ వ్యవహారంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం, ఇందులో ఆర్ఓ ప్రసాద్ అరెస్టు అయ్యారు. దీంతో ప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ అనిల్ దీర్ఘకాలంగా సెలవుల్లో ఉంటున్నారు. ఇలా పలు జిల్లా కార్యాలయాలు, మున్సిపాలిటీల్లో అధికార యంత్రాంగం గాడి తప్పుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అభివృద్ధికి నోచుకోని కొండగట్టు..

జిల్లాలోని మల్యాల మండలం కొండగట్టులో గల ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర తదితర జిల్లాల నుంచి ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు వస్తుండగా, వారికి కనీస అవసరాలు తీరడం లేదు. పది హేనేళ్లుగా ప్రతిపాదనల గడప దాటని మాస్టర్ ప్లాన్ అమలుకు చొరవ చూపించాల్సి ఉంది. దేవస్థానం ఐఏఎస్ అధికారిని నియమించి దేవస్థానం వ్యవహారాలను పర్యవేక్షించాల్సి ఉంది. కొండగట్టులో రోప్‌వే ఏర్పాటు జాడకనిపించడంలేదు.

పొంచి ఉన్న సీజనల్ ముప్పు...

జిల్లాలోని ప్రధాన పట్టణాలు, ఇతర లోతట్టు ప్రాంతాల్లో ముంపు ముప్పు పొంచి ఉంది. ప్రధానంగా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి పట్టణాల్లోని వివిధ వార్డుల్లో గల లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరి జనాలు ప్రతీ యేటా అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు పట్టణాలు, పల్లెల్లో జనాలకు సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు మురుగు నీరు నిల్వలు, కలుషిత నీటి సరఫరా, పారిశుధ్య సమస్యలు తలెత్తడం, ఫలితంగా అంటు వ్యాధులు, డయే రియా, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా తమ వంతుగా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది.

పునరుద్ధరణకు నోచుకోని ఎన్‌డీఎస్ఎల్...

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమగా గుర్తింపుపొందిన ముత్యంపేట ఎన్‌డీఎస్ఎల్ కర్మాగారం లే ఆఫ్‌తో మూత పడి ఏడేళ్లుగా తెరుచుకోవడం లేదు. 2015 డిసెంబర్ 23వ తేది నుంచి ఎన్‌డీఎస్ఎల్ కర్మాగార లేఆఫ్ కొనసాగుతోంది. లేఆఫ్ విధించాక యంత్రాల నిర్వాహణ ఉండడం లేదు. సుమారు రూ. మూడొందల కోట్ల విలువ చేసే పలు యంత్రాలు అయిలింగ్ లేక తుప్పు పడుతున్నాయి. ఎన్‌డీ ఎస్ఎల్ చక్కెర కర్మాగారం పరిధిలో సుమారు 500 మంది పర్మినెంట్, సీ జనల్, కాంట్రాక్ట్ వర్కర్లు పనిచేసేవారు. ఇందులో సుమారు 300 మంది సీజనల్, 200 మంది కాంట్రాక్టు వర్కర్లు ఉండేవారు. ప్రస్తుతం వీరంతా వీదిన పడి ప్రత్యామ్నాయ ఉపాధి వెతుక్కుంటున్నారు. జిల్లాలో చెరు కు సాగు గణనీయంగా తగ్గిపోయింది. చెరుకు సాగుకు, ఫ్యాక్టరీకి పూర్వవైభవం రావాలన్న ఆకాంక్షతో సంబంధిత వర్గాలున్నాయి.

'ఎక్కడివేసిన గొంగలి అక్కడే' అన్న చందంగా...

జిల్లాలోని ప్రధాన దేవస్థానమైన ధర్మపురి లక్ష్మీ నృసింహస్వామి ఆలయం, మల్లాపూర్ కనకసోమేశ్వర స్వామి గుట్ట, పైడిమడుగు, భూషణ్‌రావుపేట మర్రివ్వ ఆలయాలు, నాగులపేట సైఫన్ తదితర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న హామీనెరవేరడం లేదు. పారిశ్రామిక పార్కు ఏర్పాటు స్థలసేకరణకే పరిమితమమైంది. కోరుట్ల పశువైద్య కళాశాల అప్‌గ్రేడ్ చేసి విశ్వవిద్యాలయ హోదా కల్పించాలన్న డిమాండ్ నెరవే రడం లేదు. జగిత్యాల - కరీంనగర్ రహదారి నిర్మాణం, మెట్‌పల్లి - రాయపట్నం జాతీయ రహదారి నిర్మాణం, కొత్త రేషన్ కార్డులు, అర్హులందరికి ఆసరా ఫించన్లు...ఇలా పలు సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాల్టీల్లో మాస్టర్ ప్లాన్ అమలు, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్న డిమాండ్‌లున్నాయి.

నత్తనడకన సాగునీటి ప్రాజెక్టులు...

జిల్లాలో ప్రధానంగా ఎస్సారెస్పీ కింద 1,87,890 ఎకరాలు సాగవుతోంది. సారంగపూర్, ధర్మపురి తదితర ప్రాంతాలకు సాగునీటిని అందించడానికి గానూ సుమారు రూ. 187 కోట్లతో నిర్మిస్తున్న రోళ్లవాగు ప్రాజెక్టు, బొల్లి చెరువు పనులు ఇంకా పూర్తి కాలేదు. కథలాపూర్ మండలంలో రూ. 204 కోట్లతో నిర్మించాలనుకున్న సూరమ్మ రిజర్వాయర్ కేవలం ప్రతిపాదనలకే పరిమితమమైంది. సూరమ్మకు కుడి, ఎడమ కాలువలను స్టేజ్ 2, ఫేజ్ 1లో భాగంగా తవ్వి మేడిపల్లి, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మం డలాలల్లోని సుమారు 43 వేల ఎకరాలకు సాగు నీరందించాలని నిర్ణయిం చారు. జగిత్యాల - నిర్మల్ జిల్లాల మధ్య మూలరాంపూర్ వద్ద రూ. 520 కోట్లలో నిర్మించతలపెట్టిన సదర్‌మట్ బ్యారేజీ పనులు పూర్తి కాలేదు. ఎస్సారెస్పీ కాలువల మరమ్మతు పనులు చేయాల్సి ఉంది.

కళగానే పసుపు, మామిడి బోర్డు ఏర్పాటు...

జిల్లాలో ప్రధాన వాణిజ్య పంటల్లో ఒకటైన పసుపు రైతులు పరేషాన్ అవుతున్నారు. ఏళ్ల తరబడి డిమాండ్ చేస్తున్నప్పటికీ పసుపు మద్దతు ధర ప్రకటించకపోవడంతో పసుపు రైతులు వ్యాపారుల ఉచ్చుల నుంచి బయటకు రాలేకపోతున్నారు. పసుపు క్వింటాలుకు రూ. 15వేలు చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని మామిడి పంటకు గుర్తింపు పొందిన జగిత్యాల జిల్లాలో సరియైన మార్కెటింగ్ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మామిడి అను బంధ పరిశ్రమల ఏర్పాటు జరగాల్సి ఉంది.



నిధులలేమితో ప్రారంభంకాని సూరమ్మ రిజర్వాయర్

జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్



జగిత్యాల టౌన్, జూన్ 17 : జగిత్యాల జిల్లా ఎస్పీగా అశోక్ కుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీ ప్రక్రియలో భాగంగా మంచిర్యాల డీసీపీగా పనిచేస్తున్న అశోక్ కుమార్‌ను జగిత్యాల ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను సూర్యాపేట జిల్లాకు బదిలీ చేశారు.

విద్యుత్ ప్రజావాణితోనే సమస్యల పరిష్కారం

ఎస్ఇ సత్యనారాయణ



ఆర్జీలు స్వీకరిస్తున్న ఎస్ఇ సత్యనారాయణ

జగిత్యాల అర్బన్, జూన్ 17: వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక విద్యుత్ ప్రగతి భవన్‌లో ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్య క్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 14 ఆర్జీలు స్వీకరించామన్నారు. వాటిని పరిశీ లించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని సత్యనారాయణ తెలిపారు. అనం తరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 35 సెక్షన్ ఆఫీస్‌లలో, 9 సబ్ డివిజన్ ఆఫీసులు, 5 అసిస్టెంట్స్ ఆఫీస్‌లతో పాటు జగిత్యాల, మెట్‌పల్లి డివిజన్ ఆఫీస్‌లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఉద యం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, జిల్లా సర్కిల్ కా ర్యాలయంలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ప్రజావాణి ప్రారంభించామని తెలిపారు. వినియోగదారులు ప్రతి సోమవారం జరిగే కార్యక్రమానికి విచ్చేసి సమస్యలు సమర్పించి, పరిష్కరించుకోవాలని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన డీఎంహెచ్‌వో



జడ్పీ చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

జగిత్యాల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్‌ను ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సమీయొద్దీన్ కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా సమీయొద్దీన్‌కు జడ్పీ చైర్‌పర్సన్ వసంత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని మండలాల్లో, పట్టణాల్లో రోగులకు వైద్య పరంగా తగు సేవలు అందించేలా చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్మపురి: తెలంగాణ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మార్‌ను ఆదివారం డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొ ద్దీన్ కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా సమీయొద్దీన్‌కు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు.

CHANGE OF NAME

I, SIDDI DASHARATHAM RAMANNA S/o. SIDDI RAMANNA VENKANNA (old name), H.NO. 6-5-106, Pochamma waada, Jagtial Town & Dist (T.S) PIN-505327 have changed my name as SIDDI DASHARATHAM S/o. SIDDI RAMANNA VENKANNA (NEW Name) for all purposes.

విద్య, ప్రతిభతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత

వ్యక్తిత్వ వికాస నిపుణులు మోత్కూరి నారాయణ గౌడ్

జగిత్యాల అర్బన్, జూన్ 17: విద్యార్థులకు విద్య, ప్రతిభతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మోత్కూరి నారాయణ గౌడ్, రాగుల స్వప్న గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో గౌడ అఫీషియల్, ప్రొఫేషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్‌లో 90శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు గోపా తరుపున ప్రతిబా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో అత్యుత్తమ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, మద్దెల రమేష్ గౌడ్, బండి సాయన్న గౌడ్, సత్యనారాయణ గౌడ్, రవీందర్ రెడ్డి, రాజయ్య గౌడ్, సదాశివ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ఆయా మండలాల బాధ్యులు నాయకులు విద్యార్థులు, గోపా నిర్వాహకులు పాల్గొన్నారు.



పురస్కారాలతో విద్యార్థులు

బోర్నపల్లి మీదుగా కడెంకు బస్సు నడపాలని ఎమ్మెల్సీ వినతి

రాయికల్, జూన్ 17: మండలంలోని బోర్నపెల్లి మీదుగా కడెం వరకు బస్సును నడపాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి కరీంనగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌కు సోమవారం వినతి పత్రం పంపారు. జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి బోర్నపెల్లి మీదుగా నిర్మల్ జిల్లాకు రోడ్డు సులభతరమైనందున జగిత్యాల జిల్లా నుంచి ఆదిలాబాద్‌కు కూడా బస్సును విస్తరించాలని కోరారు. బోర్నపెల్లి నుంచి 8 నుంచి 10 కి.మీ. దూరంలో ఉన్న నిర్మల్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రజలకు దూరభారం తగ్గుతుందన్నారు. కావున ప్రస్తుతం పని చేస్తున్న మూడు షటిల్ సర్వీస్ ట్రిప్పుల బస్సును జగిత్యాల నుంచి బోర్నపెల్లి వరకు, అటు నుంచి కడెం మండల కేంద్రానికి బస్సును నడిపించాలని కోరారు. ఇక్కడి ప్రజలకు పూర్తి సౌకర్యంగా ఉంటుందని, వెంటనే అమలు పరిచే విధంగా చూడాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో కోరారు.

నిరుపయోగంగా కొడిమ్యాల బస్టాండ్



నిరుపయోగంగా మారిన బస్టాండ్



బయట నిలుపుతున్న బస్సు

- ● ప్రైవేట్ వాహనాలకు అడ్డగా మారిన వైనం
- ● వినియోగంలోకి తీసుకురావాలంటున్న ప్రజలు

కొడిమ్యాల, జూన్ 17 : ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కొడిమ్యాల బస్టాండ్ పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైంది. మండల కేంద్రంలో 1996లో అప్పటి ప్రభుత్వం బస్టాండ్‌ను ప్రారంభించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి దర్శనం చేసుకున్న భక్తులు కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి మండల కేంద్రమైన కొడిమ్యాల నుంచి ఎక్కువగా రాక పోకలు సాగిస్తుంటారు. మండలంలోని సూరంపేట, కోనాపూర్, దమ్మయ్యపేట, తిర్మాలాపూర్, కొండాపూర్, రామకిష్టాపూర్ తదితర గ్రామాల ప్రజలు జగిత్యాల, కరీంనగర్ పట్టణాలకు కొడిమ్యాల నుంచి ప్రయాణం చేస్తుంటారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండె కొడిమ్యాల బస్టాండ్‌లో మాత్రం అసౌకర్యాలు తిష్ట వేసుకున్నాయి. మండల ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పలు మార్లు బస్టాండ్‌ను ఉపయోగంలోకి తేవాలని చేసిన వినతుల బుట్టదాఖలు అయ్యాయి. సుమారు ఐదేళ్లుగా బస్సులు లోపలికి రాని కారణంగా ప్రయాణికులు బస్టాండ్ బయటే నిలబడి బయట నిలిపి బస్సులలోనె ప్రయాణం చేస్తారు. విద్యుత్ సౌకర్యం లేని బస్టాండ్‌లో గతంలో ఏర్పాటు చేసిన టీవీ మాయమై బాక్స్ మాత్రమే మిగిలింది. బస్సులు లోపలికి రాకపోవటంతో ఇతర గ్రామాలకు బస్సులలో ప్రయాణించు వారు వారి వాహనాలను బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ చేసి పోతుంటారు. బస్టాండ్‌ను మేకలు, కుక్కలు, పందులు ఆవాసంగా ఏర్పాటు చేసుకున్నాయి. బస్టాండ్ అవుట్ గేటుపై బ్రిడ్జ్ స్వల్పంగా కూలి పోయింది, కూలిపోయి ఏళ్ల గడుస్తున్న సంబంధిత అధికారులు మరమ్మతు చేయించడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నీటి సౌకర్య లేని కారణంగా మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. ఇదిలా ఉండగా రాత్రి వేళ కొడిమ్యాల బస్టాండ్ మందు బాబులకు అడ్డగా మారింది. దీంతో ఈ ప్రాంత ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ విషయమై ఆర్టీసీ వేములవాడ డీపో మేనెజర్ సీహెచ్. మురళీకృష్ణను వివరణ కోరగా బస్టాండ్ ఇన్‌గేట్, అవుట్ గేట్‌లపై బ్రిడ్జ్‌ల నిర్మాణానికి 16 లక్షల రూపాయల ప్రతి పాదనలను గత అక్టోబరులో ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరు కాగానే బ్రిడ్జ్‌ల నిర్మాణం చేపట్టి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకవస్తాం అన్నారు.

బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి

పర్లపెల్లి ప్రభుదాస్,, కొడిమ్యాల



కొడిమ్యాలలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను సంబంధిత అధికారులు ఉపయోగంలోకి తీసుకరావాలి. బస్టాండ్‌లో విద్యుత్, నీటి సౌకర్యం కోసం బోరు ఏర్పాటు చేయించాలి. కూలిన బ్రిడ్జ్ మరమ్మత్తు చేయించినట్లయితే బస్సులు లోపలికి వస్తాయి.

హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన ఓబీసీ మోర్చా అధ్యక్షుడు



బండి సంజయ్‌తో గంగాధర్

జగిత్యాల టౌన్, జూన్ 17 : కేంద్ర హోం శాఖ సహా య మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను ఢిల్లీ కార్యాలయంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, సెంట్రల్ బోర్డు సెన్సార్ మెంబర్ కొక్కు గంగాధర్ సోమవారం కలిసారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలియజే శారు. జిల్లా కార్యదర్శి పిల్లా శ్రీనివాస్ ఉన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన నేతలు



మంత్రి పొన్నంతో జగిత్యాల కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను సోమవారం జగిత్యాలకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది, టీపీసీసీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ తో పాటు పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఏఐసీసీ వర్కింగ్ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజును సైతం మర్యాదు పూర్వకంగా కలిశారు.



ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను

★ సెక్యూరిటీ గార్డ్‌గా & ఆఫీస్ బాయ్‌గా అల్గునూర్, కరీంనగర్‌లో జీ. 10,000-12,000, రూం+భోజనం ఫ్రీ అర్జంటుగా కావలెను. సంప్ర: శ్రీ జె.ఎస్. కం, కరీంనగర్, సెల్: 9440066105, 9949443998
AJK-197104

CHANGE OF NAME

I, POTULA VANI SRI W/O.POTULA AJAY, R/O. H.NO: 2-2-15, BOBBILI VEEDHI, NIZAMABAD, HAVE CHANGED MY NAME AS " POTULA VANAJA W/O.POTULA AJAY "
AJK-15580

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238



స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు


భక్తులతో కిటకిటలాడిన నరసింహుడి ఆలయం

ధర్మపురి, జూన్ 17: ధర్మపురి లక్ష్మీనరసింహుడి ఆలయం సోమ వారం భక్తులతో కిటకిటలాడింది. జ్యేష్ట శుద్ధ ఏకాదశి తోడుగా సెలవు దినం కావటం వల్ల ఉదయం వరకు క్షేత్ర నలుమూలల నుంచి భక్తులు చేరుకున్నారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం స్వామి వారి ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కల్యాణం చేయించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి జలంతో అభిషేకం జరిపి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అందంగా పూలతో స్వామి వారలను అలంకరించారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామ వేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, అభిషేక్ పౌరోహితులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

జమ్మికుంట రూరల్, జూన్ 17: హోంగార్డు విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. జమ్మికుంట మండలం కోరపల్లి శివారులో ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ ఆపి పేపర్లు పరిశీలించారు. అవి సరిగా లేక పోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించాలని హోంగార్డు రవీందర్‌ను ఆదేశించారు. టాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా, మార్గ మధ్యలో శ్రీదేవి రైస్ మిల్లు వద్ద ట్రాక్టర్ యాజమాని అడ్డుకొని హోంగార్డును కిందకు దించి ట్రాక్టర్‌ను తీసుకు వెళ్లాడు. విధులకు ఆటంకం కలిగించిన సంఘటనలో డ్రైవర్ అనిల్‌కుమార్, యాజమాని నాగరాజు, బండ అరవింద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SRI VIJAYA FILMS

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739

OCEAN FILM ENTERTAINMENT/THROUGH-V.R.KOLLI-9849761038/9966973749



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 70 ఎంఎం ఎ/సి 11.30,2.30,6.30,9.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.50,4.50
జె.పి.సినిమాస్ 10.35,1.20,4.35,7.30,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 4.50pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15pm
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 1.35,4.35 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.25

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

CHANDU ENTERTAINMENTS 9912499933

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.20,5.55,10.30 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 2.00,7.10,10.50

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.15,10.20	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.15,7.40,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,7.35,10.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,4.15,10.15	ఓంకార శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.50,8.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.15,3.00,8.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.45,10.50	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.20,4.00,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,7.25,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35,7.30,10.30	ఓంకార సినిమాస్ - బాలానగర్ 11.10,5.20,7.30,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,7.40,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.45,10.50	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.05,4.55,10.50	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.40,10.15	ఓంకార సినిమాస్ - చందానగర్ 11.10,7.30,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,7.30,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.25,10.50	అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,4.35,7.25,10.20	సినీటౌన్ - మియాపూర్ 10.30,5.00,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,4.15,10.50	ఎస్2 సోమ - మల్లాపూర్ 11.00,7.40,10.45	మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20	ఏషియన్ రాధిక - కాప్రా 1.40,7.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,5.00,10.30	షా షహోషా - చింతల్ 6.30,9.45
గలేరియా - పంజాగుట్ట 10.35,4.25,10.50	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.45,4.40,7.45	సుధా - శాలిబండ 11.00,1.35,10.45	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.50,7.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.30	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.35
బికాప్ - హైటెక్‌సిటీ 10.05,5.10,10.30	ఎం.పి మాల్ - కాచిగూడ 4.40,10.20	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 1.40,4.50,7.20	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.30,10.15	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.15,4.15,10.15
					జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35,4.30,7.45,10.45

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.15	వైజయంతి 70 - నాచారం 11.00,6.00	శ్రీసాయిపూజ 70ఎంఎం ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	అలంకార్ 70ఎంఎం ఎ/సి - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 - కాప్రా 11.30,6.30	రాజ్యలక్ష్మి 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00	రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00	BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,6.00
తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15	శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 11.00,6.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00
జ్యోతి 70ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	సుష్మ 70ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	సాయిరంగ 70 - మియాపూర్ 2.00,9.00	సూపర్ 70 - బాలాపూర్ 11.15,6.15
	సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 2.30,9.45	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,9.15
			సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,6.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.50,10.10

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05	ఎం.పి మాల్ - కాచిగూడ 10.40,12.50,7.25,10.30	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,1.20,4.30,7.35,10.40	ఓంకార సినిమాస్ - బాలానగర్ 2.10,10.35	టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.45,1.45,7.50,11.05	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,7.30,10.30	ఓంకార సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.55,11.10	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.05,1.20,7.25,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.50,4.30,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.50,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00,11.00	షా షహోషా - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,1.45,7.50,11.05	ఎస్2 సోమ - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,4.40,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.35,7.15,10.15	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40,9.40
గలేరియా - పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.50,1.50,7.35,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 10.0,4.00,7.15,10.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
బికాప్ - హైటెక్‌సిటీ 10.35,4.15,7.30,10.45	జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.10,1.25,7.35,10.50	సుధా - శాలిబండ 11.00,1.35,10.45	ఓంకార శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.40,7.25,10.25
		డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45			

తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.15,6.15	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 2.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.30,6.15	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	వైజయంతి - నాచారం 2.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శివశక్తి 70ఎంఎం - కాప్రా 2.30,9.30	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	రంగ 70 - జీడిమెట్ల 6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	సూపర్ 70 - బాలాపూర్ 2.15,9.15	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,6.00
		శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 2.00,9.00		BR హైటెక్ - మాదాపూర్ 2.15,9.15
				నర్తకి 70 - అల్వాల్ 2.30,9.30

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

పిల్లలను కాపాడబోయి.. నీటిలో మునిగి తండ్రి మృతి



ఇద్దరు పిల్లలను కాపాడిన జాలర్లు



రోదిస్తున్న కుటుంబ సభ్యులు, మృతుడు విజయ్‌కుమార్ (ఇన్‌సెట్లో)

తిమ్మాపూర్, జూన్ 17: నీటిలో మునిగిపోతున్న పిల్లలను కాపాడబోయి ఓ తండ్రి ప్రాణాలు కోల్పోయాడు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ (వర్క్ అండ్ ప్రాజెక్టు) డిపార్ట్‌మెంట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న బంగారి విజయ్ కుమార్ (47) తన కుటుంబంతో కలిసి కరీంనగర్‌లోని సంతోష్‌నగర్‌లో నివాసముంటున్నాడు. విజయ్ కుమార్ భార్య ప్రశాంతి, కూతురు సాయినిత్య, కుమారుడు విక్రాంత్, అత్త పుష్పలతతో కలిసి సోమవారం ఉదయం హుస్నాబాద్‌లోని పొట్లపల్లి శివాలయానికి వెళ్లారు.

దర్శనం అనంతరం తిరుగుప్రయాణంలో దిగువ మానేరు జలాశయం వద్దకు వెళ్లారు. కాకతీయ మెయిన్ కెనాల్ దిగువకు నీటిని విడుదల చేసే రెగ్యులేటరీ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో రెగ్యులేటరీ సమీపంలో ఉన్న స్టాండింగ్ పాయింట్ వద్దకు వెళ్లిన సాయినిత్య ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడిపోయింది. సాయినిత్యను కాపాడేందుకు విజయ్‌కుమార్ నీటిలో దూకాడు. వీళ్లను చూసిన కుమారుడు విక్రాంత్ కూడా నీళ్లలోకి దూకాడు. అతడూ మునిగి పోవడం ప్రారంభించాడు. వారిద్దరిని విజయ్‌కుమార్ గట్టువైపునకు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాడు. గట్టున ఉన్న విజయ్‌కుమార్ భార్య ప్రశాంతి కాపాడండి అంటూ కేకలు వేసింది. అక్కడికి సమీపంలో ఉన్న శంకర్ అనే జాలరి గమనించి వెంటనే వారి వద్దకు వెళ్లి పిల్లలను బయటకు తీసుకువచ్చాడు. అప్పటికే అలిసిపోయిన విజయ్‌కుమార్ నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయ్ కుమార్ భార్య ప్రశాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎల్‌ఎండీలో మునిగి విజయ్‌కుమార్ మృతి చెందిన సంఘటన తెలిసిన వెంటనే మానకొండూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకున్నారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిల్లలను కాపాడిని శంకర్‌ను ఎమ్మెల్యే అభినందించారు.





సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పిల్లలను కాపాడిన జాలరి శంకర్

పాడి రైతుకు దిగాలు!

- రోజు రోజుకీ తగ్గుతున్న ఆవు పాల ధరలు
- ఇన్సెంటివ్, ప్రభుత్వ ప్రోత్సాహం కరువే
- ఆవేదన వ్యక్తం చేస్తున్న పాడి రైతులు, డెయిరీ నిర్వాహకులు



డెయిరీలోని ఆవులు

మల్యాల, జూన్ 17: ఆవు పాల ధరలు రోజురోజుకీ తగ్గడంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్షలు వెచ్చించి నిర్వహిస్తున్న డెయిరీలను మరింతగా ప్రోత్సాహించా ల్సింది పోయి పాల ధరలు తగ్గిస్తూ ఆవేధనకు గురి చేస్తున్నారు. క్షీర విప్లవంలో భాగంగా కొన్నాళ్ల క్రితం వరకు గ్రామాల్లో డెయిరీలను ప్రోత్సహిం చడంతో అనేక మంది ఆవులు, గేదెల ఫామ్‌లు ఏర్పాటు చేశారు. వాటి నుంచి నిత్యం పాలను సేకరిస్తూ ధరలకు అదనంగా ఇన్సెంటివ్, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని పాడి రైతులకు ఇచ్చేవారు. అయితే ఇటీవల వాటిని ఎత్తివేయడమే కాకుండా ఎప్పుడూ చెల్లించే పాల ధరలను తగ్గించ డంతో తమకు డెయిరీల నిర్వహణ భారంగా మారిందని దిగాలు చెందుతున్నారు. ఆవులు, గేదేలకు అందించే దాణ ఇత రాత్రా ఖర్చు లు పెరుగుతుండడానికి అనుగుణంగా పాల ధరలను కూడా క్రమేపీ పెంచాల్సింది పోయి తగ్గించడం సరికాదని ఇలాగైతే తాము డెయి రీలను మూసుకోవడమే శరణ్యమని అంటున్నారు.

● ఎనిమిది నెలల్లో రూ.7 తగ్గింపు

లీటర్ ఆవు పాలకు గత సెప్టెంబర్, అక్టోబర్ నెలలో కరీంనగర్ డెయిరీ వాళ్లు రూ.43చెల్లించగా ప్రస్తుతం రూ.35.65మాత్రమే ఇస్తు న్నారని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పాడి రైతులు తెలిపారు. లీటర్‌కు దాదాపు రూ.7కు పైగా తగ్గిందని ఇలాగైతే నిర్వహణ ఎలా అంటూ ఆవేదన చెందుతున్నారు. 50లీటర్లు ఆపై పాలు సేకరిస్తే లీటర్‌కు రూ.35.65తో పాటు రూ.1, 100లీటర్లకు రూ.2 ఇలా పాలు పెరిగిన కొలది ఇన్సెంటివ్ పెంచుతూ వాటిని అందిం చేవారు. అయితే ఇటీవల అందించడం లేదని పైగా పాల ధరలను కూడా గణనీయంగా తగ్గిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. మల్యాల మండలం తాటిపల్లితో పాటు పలు గ్రామాల్లో, రాయికల్, జగిత్యాల తదితర మండలాలల్లో డెయిరీలు ఉండగా కొన్ని చోట్ల కరీంనగర్ డెయిరీ వాళ్లు వందలాది లీటర్ల పాలు సేకరణ చేస్తున్నా రు. అయితే ఇటీవల ధరలు తగ్గించడంతో నిర్వహణ భారంగా మా రుతుందని లీటర్‌కు రూ.7వరకు తగ్గుదలతో అప్పులతో డెయిరీలను మూసివేయడమే శరణ్యమని అంటుండగా కొన్నాళ్ల క్రితం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ధరల పెంపునకు కృషి చేయాలని కోరారు.

అలాగే ప్రభుత్వం లీటర్ పాలకు చెల్లించే రూ.4 ప్రోత్సాహం కొన్నేళ్లేగా రావడం లేదని పాడి రైతులు అంటున్నారు. ఇటీవల వెన్న శాతం తక్కువ వచ్చే వారికి కోతలు గతంలో కన్నా రెట్టింపు చేయడం మరింత ఆందోళనకు గురి చేస్తోందని పేర్కొంటున్నారు. మరింత ప్రోత్సాహించాల్సింది పోయి మూసివేసుకునే రీతిలో వ్యవహరిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆవు పాల దిగుమతులు పెరుగడంతోనే ధరలు తగ్గిస్నట్లు తెలుస్తుంది. కరీంనగర్ డెయిరీ సూపర్ వైజర్ మహిపాల్ రెడ్డిని సంప్రదించగా ధరల పెంపు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ తామని తెలిపారు.

ధర తగ్గింపుతో నష్టం..: తూకుంట్ల రవీందర్‌రెడ్డి, తాటిపల్లి



పాల ధరలను తరచూ తగ్గించడంతో తీవ్రంగా నష్ట పోతున్నాం. దాణా, నిర్వహణ ఖర్చులు పెరు గుతున్న నేపథ్యంలో పాల ధరలను కూడా పెంచాల్సి ఉండగా పెంచకపోవడంతో అప్పుల పాలు కావాల్సి వస్తోంది. ధరల తగ్గింపుతో నా ఒక్కనికే దాదాపుగా రూ.30వేల వరకు నష్టపోవాల్సి వస్తుందంటే మిగితా వాళ్లు ఎంత నష్టపోతున్నారో తెలుస్తుంది. ధరలను పంచడమే కాకుండా ఇన్సెంటివ్, ప్రోత్సాహం అందించి ఆదుకోవాలి

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

మృతదేహం కోసం తండ్రి, భార్య వర్గాల మధ్య గొడవ



గొడవలో తలకు గాయంతో మృతుడి భార్య స్వాతి

కరీంనగర్ క్రైం, జూన్ 17: భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా కరీంనగర్ శివారులోని చంద్రాపూర్‌కాలనీలో వల్లపు స్వామి(36) ఆది వారం రాత్రి 11 గంటలకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్వామి మృతదేహానికి సోమవారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కరీంనగర్ రూరల్ పోలీసులు పంచనామా, పోస్టుమార్టం నిర్వహించారు. కాగా మృతదేహాన్ని తామే తీసుకువెళతామని మృతుడి భార్య, కాదు తామే తీసుకువెళతామని మృతుడి తండ్రి వర్గాలకు చెందినవారు గొడవపడ్డారు. ఒకరిపై ఒకరు రాళ్లతో కొట్టుకోగా మృతుడి భార్య స్వాతితోపాటు ఇరు వర్గాలకు చెందిన మరి కొందరికి గాయాలయ్యాయి. పోలీసులు ఇరు వర్గాలను చెరగొట్టి అక్కడి నుంచి పంపించివేశారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెరకు చెందిన వల్లపు స్వామి, తన భార్య స్వాతి, ఇద్దరు పిల్లలతో కలిసి ఆరు నెలల కిందట కరీంనగర్‌కు వచ్చి చంద్రాపూర్ కాలనీలో నివాసం ఉంటూ కూలీపనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే తరచుగా స్వామి, స్వాతి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 15న స్వామిభార్య పుట్టింటికి(కొత్తగూడెం) వెళ్లి పిల్లల సర్టిఫికెట్లు తీసుకుని ఆదివారం కరీంనగర్‌కు వచ్చింది. అయితే అక్కడ ఉన్న కోళ్లు, బియ్యం ఎందుకు తీసుకురాలేదని స్వామి రాత్రి 9 గంటలకు తన భార్యతో గొడవపడి ఆమెను కొట్టాడు. దీంతో అతని భార్య సమీపంలోని బంధువుల ఇంటిలో పిల్లలతో కలిసి నిద్రిచింది. అప్పటికే మద్యం సేవించి ఉన్న స్వామి రాత్రి 11 గంటలకు తన బంధువులకు వీడియోకాల్ చేసి తాను చనిపోతున్నానని చెప్పి మద్యం మత్తులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమీపంలో ఉన్న బంధువులు వచ్చి చూసేసరికి స్వామి ఉరికి వేళాడుతూ కనిపించాడు. ఈ విషయం మృతుడి భార్య బంధువు లకు తెలిపింది. సోమవారం ఉదయం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో పోస్టుమార్టం పూర్తి చేసిన అనంతరం మృతదేహం తీసుకువెళ్లే విషయంలో ఇరువర్గాలు గొడవపడ్డారు.

స్వామికి దామెరలో ఇళ్లులేదని, అక్కడ కార్యక్రమాలు నిర్వహించటం కష్టమవుతుందని మృతుడి భార్య స్వాతి, ఆమె సోదరులు వాదిస్తూ స్వామి మృతదేహాన్ని వరంగల్ జిల్లా నర్సంపేట వద్ద కొత్తగూడకు తీసుకువెళతామని పట్టుబట్టారు. అయితే తన కొడుకు మృతదేహాన్ని తన గ్రామం దామెరకే తీసుకువెళతామని తండ్రి జంపయ్య, మృతుని సోదరులు పట్టుబట్టారు. ఈ గొడవలో ఒకరిపై ఒకరు రాళ్లతో కొట్టుకున్నారు. అక్కడే ఉన్న ఒక అంబులెన్స్ అద్దాలు కూడా రాళ్ల దెబ్బకు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి మృతుడి తండ్రి జంపయ్యకు మృతదేహాన్ని అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కరీంనగర్ క్రైం, జూన్ 17: ఒంటిపై వేడినీళ్లు పడి కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామగిరి యాదగిరి (64) ఆదివారం మృతిచెందాడని రెండో ఠాణా పోలీసులు తెలిపారు. సప్తగిరి కాలనీకి చెందిన యాదగిరి ఈ నెల 7న ఉదయం స్నానం కోసం వేడినీళ్లు తీసుకెళ్తూ జారి కిందపడగా వేడి నీళ్లు అతని ముఖం, ఇతర చోట్ల పడి గాయాలయ్యాయి. అతన్ని కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడి కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నేత కార్మికుడి మృతి



శేఖర్(ఫైల్)

తంగళ్లపల్లి, జూన్ 17: తంగళ్లపల్లి మండలం పద్మనగర్ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మామిడాల శేఖర్ (55) అనే నేత కార్మికుడు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి మండల కేంద్రం ఇందిరనగర్‌కు చెందిన నేత కార్మికుడు శేఖర్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. పద్మనగర్ శివారులో ప్రమాదవ శాత్తు ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా మారడంతో కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా ఆదివారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిప్పలపెల్లిలో రెండిళ్లలో చోరీ

ముస్తాబాద్, జూన్ 17: మండలంలోని చిప్పలపెల్లి గ్రామంలోని రెండిళ్లలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఎస్సై శేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాడిచర్ల నర్సవ్వకు చెందిన ఇంట్లో రూ. 1.85 లక్షలు, తులం వెండి, గాడిచర్ల నరేశ్ ఇంట్లో బంగారు గుండ్లు, చెవుల కమ్మలు, చిన్న చెవికమ్మలు, దాదాపు రెండు తులాల వెండి పట్టగొలుసులు, రెండు జతల వెండి బ్రాస్ లెట్, చిన్న పిల్లల పట్టగొలసులు, నడుము వెండి ఎత్తుకెళ్లారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు: ముగ్గురికి గాయాలు

మానకొండూర్, జూన్ 17: మండలంలోని ఈదులగట్టెపల్లి-ఖాదర్‌గూడెం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళుతున్న టీఎస్ 09 జెడ్ 8112 ఆర్టీసీ బస్సును వరంగల్ నుంచి ఎదురుగా వస్తున్న టీఎస్ 02 ఈహెచ్ 5683 నుంబరు గల కారు ఢీకొంది. కారు వెనకాల వస్తున్న బైక్ కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న శివకుమార్, అతని భార్య నిత్రీష, బైక్‌పై వస్తున్న లక్ష్మణ్ గాయపడ్డారు. క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

గల్ఫ్ నకిలీ ఏజెంట్ ఇంటి ఎదుట బాధితుల నిరసన



గల్ఫ్ ఏజెంట్ ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబాలు

కోనరావుపేట, జూన్ 17: విదేశాలకు పంపిస్తానని పలువురిని మోసం చేసి గల్ఫ్ నకిలీ ఏజెంట్ ఇంటి ఎదుట బాధితులు సోమవారం నిరసనకు దిగారు. బాధితుల వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన గల్ఫ్ నకిలీ ఏజెంట్ చెలిమెల అలియాస్ చందనగిరి తిరుపతి విదేశాలకు పంపిస్తానని పలువురి వద్ద 10 లక్షల రూపాయలు వసూలు చేశాడు. ఏడాదిన్నర గడిచినా పంపించక పోవడంతో బాధితులు కుటుంబసభ్యులతో సహా ఏజెంట్ ఇంటి వద్దకు చేరుకున్నారు. ధర్మారం గ్రామానికి చెందిన వెంగలి దేవయ్య, తాళ్లపల్లి రాజు, వెంగలి నవీన్, ఊరడి రాములు, కొలనూరుకు చెంది న బత్తిని రమేష్, నిజామాబాద్‌కు చెందిన ఊరడి మధు, పిట్టల రవిని యూరప్ పంపిస్తానని 10 లక్షల రూపాయలు వసూలు చేశాడని ఆరోపించారు. తమకు చెప్పకుండా దుబాయ్ వెళ్లిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించడానికి తిరుపతి గడువు కోరడంతో బాధితులు శాంతించారు.

ఆటో, బైక్ ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు

మానకొండూర్, జూన్ 17 : మండలంలోని పెద్దూరుపల్లి గ్రామంలో సోమవారం ఆటో, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దూరుపల్లి నుంచి మన్నెంపల్లి వైపు వెళుతున్న ఆటో, ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొన్నాయి. ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామానికి చెందిన దొంత బాబు, మంద శ్రీనివాస్ తీవ్రగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆస్తి తగదాలో మూకుమ్మడి దాడి

ఒకరి మృతి

ఎనిమిది మందిపై కేసు నమోదు



రాజేష్ (ఫైల్)

కోరుట్ల రూరల్, జూన్ 17 : కుటుంబ సభ్యుల మధ్య నెల కొన్న ఆస్తి తగాదా ఒకరి ప్రాణాలను బలి తీసుకుంది. మండలంలోని మోహన్‌రావుపేటలో సోమవారం కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఒక్కరిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై రాజేష్ (35) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు... బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కోరుట్ల మండలంలో మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన కోట గంగరాజంకు ఇద్దరు కుమారులు కోట రాజేష్, కోట రాకేశ్ ఉన్నారు. గ్రామంలో ఉన్న ఆస్తి పంపకంపై కొన్ని రోజులుగా వీరి మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఆదివారం గంగరాజం కుటుంబ సభ్యులు సమీప బంధువులతో ఆస్తి పంపకం విషయమై మరో మారు సమావేశం అయ్యారు. పంపకాల విషయంలో ఉదయం నుంచి పలు మార్లు రాజేష్‌ను సముదా యించే ప్రయత్నం చేసినా వినకపోవడంతో అక్కడే ఉన్న తమ్ముడు రాకేష్ కోపోద్రిక్తుడై కత్తితో రాజేష్‌పై దాడికి పాల్పడ్డాడు. అదే సమయంలో తండ్రి గంగరాజంతో పాటు బంధువులు రాజేష్‌పై దాడి చేయడంతో అప్పటికే రాజేష్ అపస్మారకస్థితికి వెళ్లాడు. దీంతో అక్కడే ఉన్న రాజేష్ భార్య లాస్య గ్రామస్థుల సహకారంతో హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు బంధువులు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో రాజేష్ మృతి చెందాడు.

గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్‌ఐ కిరణ్ కుమార్ తన సిబ్బందితో పరిశీలన జరిపారు. రాజేష్ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాజేష్ హత్య కేసులో ఎనిమిది మందిపై కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. సోదరుడు రాకేష్‌తో పాటు తండ్రి గంగరాజంతో పాటు బాబాయిలు మంచాల రాజేశం, కోట గంగారాజం, లిం గంపల్లి నరేష్ (రాకేష్ స్నేహితుడు), కోట మానస, కోట మల్లు, మంచాల లక్ష్మిలపై కేసు నమోదు చేశారు.

చెరువు మట్టి హాంఫట్ !

● అనుమతికి మించి అక్రమ తరలింపు ● పట్టించుకోని ఇరిగేషన్, మైనింగ్ అధికారులు

మల్యాల, జూన్ 17: చెరువు మట్టి అక్రమంగా తరలుతోంది. అధికారులు, నాయకుల అండదండలతో అనుమతికి మించి తరలిస్తున్నారు. ఇటుకబట్టీలకు వేలాది క్యూబిక్ మీటర్ల మట్టి అక్రమంగా తరలుతున్నపట్పటికీ ఇరిగేషన్, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాది రూపాయల విలువ చేసే మట్టి అక్రమార్కులకు వరంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. మల్యాల మండలం బల్వంతాపూర్ శివారులో గల రేణికుంట చెరువు నుంచి మట్టిని గత రెండు రోజులుగా అనుమతికి మించి అక్రమంగా తరలిస్తుండడంతో గ్రామస్థులు ఆదివారం డయల్ 100కు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మట్టి తరలింపు కొనసాగడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



టిప్పరులో తరలిస్తున్న మట్టి

● అనుమతికి మించి తరలింపు..

రేణికుంట చెరువులో మట్టిని వెయ్యి క్యూబిక్ మీటర్ల వరకు తరలింపునకు కరీంనగర్‌కు చెందిన ఓ వ్యక్తికి అనుమతి ఇచ్చారు. 12మీటర్ల లోతు తవ్వకాలతో కేవలం ఆరు వాహనాలలో మాత్రమే తరలించడానికి ఇరిగేషన్ ఈఈ ఆర్డర్ ఇచ్చారు. అయితే ఆదివారం దాదాపు 30 వాహనాలలో మట్టిని తరలించారని అనుమతికి మించి మట్టిని తీస్తున్నారని గ్రామస్థులు పోలీస్‌శాఖ 100 డయల్‌కు ఫిర్యాదు చేశారు. అనుమతులు ఉన్నాయంటూ సదరు పోలీసులు వెళ్లి పోయారని స్థానికులు తెలిపారు. వారం రోజులుగా ఇదే ప్రాంతం నుంచి మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను, అయిదు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ప్రస్తుతం ఆరు వాహానాలకే అనుమతి ఉన్నప్పటికీ పదుల సంఖ్యల వాహనాల్లో తరలిస్తున్న పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని దీంతో ప్రభుత్వం సీనరేజిని కోల్పోతుండగా అక్రమార్కులకు చెరువు మట్టి కల్ప తరువుగా మారిందని పేర్కొం టున్నారు.

చర్యలు తీసుకుంటాం

: తిరుపతి, డీఈ, ఇరిగేషన్

అనుమతికి మించి తరలిస్తే తగు చర్యలు తీసుకుంటాం. ఆరు వాహనాలకే అనుమతి ఇవ్వడం జరిగింది. మట్టి తవ్వకాలు ఎక్కువగా చేస్తే క్యూబిక్ మీటర్ల వారీగా ఫీజు వసూలు చేయడం జరుగుతుంది. ఎక్కువ తవ్వకాలు చేయకుండా పరిమితికి మించి వాహనాల్లో తరలకుండా అక్కడే ఉండే తమ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం.

ఫోర్ లైన్‌కు మోక్షమెప్పుడో?

- ప్రమాదకరంగా కొదురుపాక -నందికమాన్ రోడ్డు
- తరచూ ప్రమాదాలతో ఆందోళన
- రోడ్డు విస్తరణ చేపట్టాలని వాహనదారుల డిమాండ్



నాంపల్లి ఘాట్ రోడ్డు సమీపంలో ప్రమాదకరంగా రహదారి

వేములవాడ టౌన్, జూన్ 17 : వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. ముఖ్యంగా వరంగల్, హన్మకొండతోపాటు కరీంనగర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు అధికంగా ఉంటారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు కరీంనగర్-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ప్రయాణిస్తుంటాయి. కరీంనగర్ నుంచి కొదురుపాక వరకు ఫోర్‌వే లైన్ రోడ్డు పూర్తయ్యింది. సిరిసిల్ల నుంచి వేములవాడకు నాలుగు వరుసల రోడ్డు పనులు పూర్తయ్యాయి. కానీ కొదురుపాక గ్రామం నుంచి నాంపల్లి నందికమాన్ వరకు ఫోర్ వే రోడ్డు మంజూరు కాకపోవడం, రోడ్డు చిన్నగా ఉండడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

కొదురుపాక గ్రామం నుంచి ప్రధాన రహదారిని ఆనుకొని పునరావాస కాలనీలు ఆరెపల్లి, సంకెపల్లి, రుద్రవరం, అనుపురం, కొడుముంజ, శాభాష్‌పల్లి కాలనీలు వెలిశాయి. దీంతో రోడ్డు కాస్తా రద్దీగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోర్ వే లైన్ మంజూరు చేయాలని స్థానికులు పలు మార్లు అధికారులు, ప్రజానిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఫోర్ వే లైన్ రోడ్డుకు మాత్రం మోక్షం లభించలేదు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నాలుగు వరసల రోడ్డు మంజూరు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహన దారులు, స్థానికులు కోరుతున్నారు.

ఆరు నెలలో ముగ్గురు మృతి..

కొదురుపాక శివారు నుంచి నాంపల్లి నందికమాన్ చౌరస్తా వరకు రోడ్డు చిన్నగా ఉండడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నాంపల్లి ఘాటు రోడ్డు సమీపంలో ఇటీవల డీసీఎం వ్యాన్, లారీ ఢీకొన్న ప్రమాదంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన బాపురెడ్డి అనే డీసీఎం వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరెపల్లి గ్రామంలో చీర్లవంచ గ్రామానికి చెందిన దేవారాజు అనే యువకుడు, రుద్రవరం గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన పర్శరాములు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు గాయాల పాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆర్‌అండ్ బీ, పోలీస్ అధికారులు బారికేడ్లు, సూచిక బోర్డులు ఏర్పా టు చేసినప్పటికీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రోడ్డు విస్తరణ పనులు చేపట్టి నివారించాలని కోరుతున్నారు.

రోడ్డు విస్తరణతోనే ప్రమాదాల నివారణ

మేర్గు లక్ష్మణ్, వాహనదారుడు, నాంపల్లి



కరీంనగర్-వేములవాడ ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉంటుంది. రాత్రి పూట వాహనాలు ఎక్కువగా వస్తుంటాయి. రోడ్డు చిన్నగా ఉండడంతో నాంపల్లి ఘాటు రోడ్డు సమీపంలో మూలమలుపు ప్రమాదకరంగా మారింది. రోడ్డును విస్తరిస్తే తప్పా రోడ్డు ప్రమాదాలను నివారించలేం.

ద్విచక్రవాహనంపై వెళ్లాలంటే భయం

పండుగ శంకర్, వాహనదారుడు, సంకెపల్లి



సంకెపల్లి గ్రామం నుంచి వేములవాడకు ద్విచక్రవాహనంపై వెళ్లాలంటే భయంగా ఉంటుంది. వాహనాల రద్దీ పెరిగింది. రోడ్డు చిన్నగా ఉంది. ఆరెపల్లి నుంచి నందికమాన్ వరకు రోడ్డుకు ఇరువైపుల గ్రామాలు ఉండడంతో రోడ్డు చుట్టూ నిత్యం ప్రజలు, వాహ నాలతో బిజీబిజీగా కనిపిస్తుంది. ఫోర్‌లైన్ రోడ్డును వీలైనంత త్వరగా చేపడితే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్టు వేయవచ్చు.

ఫోర్‌వే నిర్మించాలి: కాసర్ల అరుణ్, రుద్రవరం



రుద్రవరం సమీపంలో రోడ్డుకు రెండు వైపుల ఇళ్లు ఉంటాయి. అటు వైపు వెళ్దామంటే భయంగా ఉంటుంది. రోడ్డుపైన స్పీడ్‌ను కంట్రోల్ చేసేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. వాహనాలు స్పీడ్‌గా వెళ్లడంతో వాటి వేగాన్ని అంచన వేయకుండా రోడ్డును దాటేందుకు ప్రయత్నిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఫోర్ వే లైన్ రోడ్డును వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలి.

అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు మంజూరు

మెట్‌పల్లి రూరల్, జూన్, 17 : మండలంలోని సత్తక్కపల్లి, రాజేశ్వర్ రావుపేట గ్రామాల్లోని సంఘ భవనాలకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులు మంజూరు చేశారు. సోమవారం సత్తక్కపల్లి గ్రామంలోని యాదవ్ కురుమ, రాజేశ్వరరావుపేట జంగిటి ముదిరాజ్ సంఘ భవనాలకు ఎంపీ నిధులు రూ. 6లక్షలు మంజూరు చేయడంతో భూమి పూజ చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. బీజేపీ నాయకులు సంఘ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామాల్లో సంఘ భవనాల నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేసిన విధంగా ప్రస్తుతం ఎంపీ ఫండ్స్ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల నియోజక వర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, మండ లాధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి, నల్ల వెంకట్, జంగిటి శ్రీధర్, రాజేందర్‌రెడ్డి, నవీన్, సాగర్, నరేష్, నర్సయ్య, నాయకులు, కుల సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు



బండి సంజయ్‌కి పుష్పగుచ్ఛం ఇస్తున్న రాంసుధాకర్‌రావు

ధర్మపురి, జూన్ 17: కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు, గోదావరి మహా హారతి రాష్ట్ర కో కన్వీనర్ దామెర రాంసుధాకర్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ధర్మపురి పట్టణానికి చెందిన రాంసుధాకర్‌రావు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీలుగా విజయం సాధించి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కించుకుని ఢిల్లీలోని తమ కార్యాలయంలో ఉన్న మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లను, ఎంపీ అర్వింద్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా బీజేపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ కూడ బండి సంజయ్‌ను కలిసి శాలువా కప్పి నరసింహ స్వామి చిత్రపటం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

'మంత్రి పొన్నంపై కౌశిక్‌రెడ్డి ఆరోపణలు సరికాదు'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మెట్‌పల్లి, జూన్, 17 : రాజకీయ కక్షతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు హితవు పలికారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ నుంచి వెలువడే బూడిద రవాణాలో అక్రమాలు చోటు చేసుకన్నాయని రాజకీయ కక్షతోనే బీసీ వర్గానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఆరోపణలతో చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలను బెదిరింపులకు పాల్పడి గెలిచి శవరాజకీయాలు చేస్తూ పాల్పడుతున్న కౌశిక్‌రెడ్డి మంత్రి గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఇకముందునై బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిందం ప్రతాప్, మాచర్ల సదానందం, శ్రీకాంత్, అంజయ్య, రాజు, రాజ్‌కుమార్, శ్రీరాములు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోరుట్ల, జూన్ 17 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2003 - 2006 సంవత్సరం విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు సోమవారం అపూర్వ సమ్మేళనంగా ఏర్పడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో సమ్మేళనంగా ఏర్పడి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విద్యానేర్పిన ఉపాధ్యాయులు, ప్రస్తుతం కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించి అభినందించారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగ, వ్యాపారల గురించి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వాసవిలతో పాటు ఉపన్యాసకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నందగిరిలో ఘనంగా చౌడాలమ్మ ఉత్సవాలు



నందగిరిలో అడ్లూరిని సన్మానిస్తున్న యాదవ సంఘ నాయకులు

పెగడపల్లి, జూన్ 17 : మండలంలోని నందగిరిలో సోమవారం చౌడాలమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. యాదవ కుల ఆరాధ్య దైవమైన చౌడాలమ్మ ఉత్సవాలలో భాగంగా సోమవారం బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. యాదవసంఘం ఆధ్వర్యంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులతో పాటు సింగి ల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, చాట్ల భాస్కర్, సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

వీర్నపల్లి, జూన్ 17: వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన పాటి పూల అనే మహిళ శనివారం నుంచి అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు సోమవారం తెలిపారు. పొలం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఇప్పకాయ ఏరేందుకు వెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశారు. రెండు రోజులుగా ఇంటికి రాకపోవడంతో ఆచూకీ కోసం అటవీ ప్రాంతంలో వెతికినట్లు పేర్కొన్నారు. స్థానిక పోలీస స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా బక్రీద్

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు



జగిత్యాలలో వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



ధర్మపురిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింల

జగిత్యాల టౌన్, జూన్ 17 : ఈద్-ఉల్-జుహ(బక్రీద్) పండుగను సోమవారం జిల్లా వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి సమీపంలో ఉన్న ఈద్గా, జామా మసీదు, చారిత్రాత్మక ఖిల్లాలో బక్రీద్ వేడుకల సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు బక్రీద్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు. వీటితో పాటు పట్టణంలోని 24 మసీదుల్లో బక్రీద్ వేడుకలు జరిగాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మపురి: ధర్మపురి మండల కేంద్రంలో బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు స్థానిక జాతీయ రహదారి పక్కనే గల వక్ఫ్ బోర్డు స్థలంలో, పలు మసీదుల్లో ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్‌లు ముఫ్తీ జుబేర్ అహ్మద్, యుఏటీ మాజీ డైరెక్టర్ అన్వర్‌ఖాన్ బక్రీద్ పండుగ గురించి సందేశం ఇచ్చారు. అనంతరం త్యాగానికి, బలిదానానికి ప్రతీకగా నిలిచిన పండుగ పురస్కరించుకుని అనేక మంది పెద్దల స్మరణార్థం గొర్రెలు బలి ఇచ్చారు. ప్రార్థనలు జరిపి పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కూడా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ కమిటీ ధర్మపురి పట్టణ అధ్యక్షులు ఎస్‌కే జైనొద్దీన్, మత పెద్దలు, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు సయ్యద్ ఆసిఫ్, కౌన్సిలర్ సయ్యద్ యూనస్, పట్టణ మాజీ అధ్యక్షులు ఖాజా అమ్జద్‌అలీ, ఎండీ జహంగీర్, ఎస్‌డీ ఇసాక్, సయ్యద్ అస్మత్‌అలీ, మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ కైసర్ అహ్మద్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమొద్దీన్, ఎండీ ఇక్రం, ఎండీ షబ్బీర్, పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ముస్లింలు బక్రీద్ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ప్రార్థనలు జరిపారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల ముస్లిం సంఘాల నాయకులు అజీజ్‌ఖాన్, అజార్ ఖాన్, షేక్ నత్తర్, కోఆప్షన్ సభ్యుడు నసీరొద్దీన్, శుకూర్, ముషీద్ పాల్గొన్నారు.



మెట్‌పల్లిలోని ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి: పెగడపల్లి మండలంలో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు ముస్లింలంతా చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలో సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

భీమారం: భీమారం మండల కేంద్రంలో సోమవారం బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అలాయ్‌బలాయ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజబోస్, రఫి, మహ్మద్, రజాక్, అమీర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి: ఇస్లాం ప్రవక్తల త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా వెంకట్రావుపేట సమీపంలోని ఈద్గా వద్ద ముస్లింలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు ఆదేశాల మేరకు సీఐ నవీన్ ఆధ్వర్యంలో ఎస్సై చిరంజీవి బందోబస్తు నిర్వహించారు. ముస్లిం పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పలువురు ముస్లింల నివాసాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కౌన్సిలర్ యామ రాజయ్య, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కొంతమ్ రాజం, జెట్టి లక్ష్మణ్, మార్గం గంగాధర్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని గ్రామాల్లోని ముస్లింలు బక్రీద్ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరలు ప్రత్యేక ప్రార్థలనలు చేశారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకొంటూ ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండగ సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై కిరణ్‌కుమార్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

బీర్‌పూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బక్రీద్ వేడుకల సందర్భంగా ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా మండలంలోని బీర్‌పూర్, నర్సింహులపల్లి, తుంగూర్ తదితర గ్రామాల్లో మసీదులు, దర్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

గొల్లపల్లి : గొల్లపల్లి మండలంలో బక్రీద్ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చిల్వాకోడూర్, తిర్మలాపూర్ (పీడీ), గొల్లపల్లి మండల కేంద్రంలో ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మసీదులు, దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

కోరుట్ల: బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని వివిధ మసీదులలో ప్రత్యేక ప్రార్థనలను ముస్లింలు నిర్వహించారు. పట్టణ శివారులోని ఈగ్ధా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. ముస్లిం సోదరులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, నాయకులు ఆడెపు మధు, కొంతం రాజం, రియాజ్, సత్యనారాయణ, కౌన్సిలర్ల్ నాగభూషణం, అన్వర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ శుబాక్షాంక్షలు తెలిపారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అయా గ్రామాలలో గురువారం బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని మసీద్, ఈగ్దాల వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి వేడుకలను జరిపారు. ముస్లింకు హిందువు సోదరులు శుభాక్షాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాలలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరిపారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందువులు ముస్లింలను ఆలింగనం చేసుకోని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

జగిత్యాలరూరల్ : జగిత్యాల రూరల్ మండలంలో సోమవారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్, పొలాస గ్రామాల్లోని ఈద్గా, మసీదుల వద్ద ఉదయం 6 గంటల నుండి ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం మత పెద్దలు బక్రీద్ విశిష్టత, త్యాగం, భక్తి ఐక్యత స్ఫూర్తిని వివరించారు. మసీదుల్లో ముస్లింలు ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో పొలాస మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ షాహిద్, కమిటీ అధ్యక్షులు వజీర అహ్మద్, ఉపాధ్యక్షులు ఖలీల్, ముస్లింమత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.



కోరుట్లలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం

మెట్‌పల్లి రూరల్, జూన్, 17 : మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని శ్రీగండి హనుమాన్ ఆలయం ఆవరణలో సీతారామచంద్ర స్వాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సొంత నిధులతో నిర్మించిన 56 అడుగుల కోదండ రాముని విగ్రహ మూడవ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం కల్యాణాన్ని దంపతులు జరిపించారు. ఉదయం నుంచి ఆలయంలోని స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అలంకరణ, పూజలు వేదపండితులు చెరుకు మాధవాచారి, శ్రీవర్ధన్ జరిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సరోజ దంపతులచే పుణ్యహవచనం, అంకురార్పణ, మహా సంకల్పం, హోమం వంటి కార్యక్రమాలను జరిపించారు. స్వామి వారి కల్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించగా కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సీతారామచంద్ర స్వామి వారి తలంబ్రాలు భక్తులకు అందజేసినంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రానావేణి సుజాత-సత్యనారాయణలు హాజరై కల్యాణ ఘట్టాన్ని తికలించినంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.



హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు

నిధులు మంజూరు

కథలాపూర్, జూన్ 17 : రాళ్లవాగు కుడి కాలువ మరమ్మతులకు రూ. 21.60 లక్షలు మంజూరి అయినట్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఆర్మూర్ ఇరిగేషన్ ఎస్ఈఈ పనులకు టెండర్లు ఆహ్వానించారని ఈ నెల 26 చివరి తేదీగా నిర్ణయించారని తెలిపారు. అన్‌లైన్ టెండర్లుకు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఎడాది కురిసిన వర్షాలకు నక్కల బర్రె వద్ద కాలువ తెగిపోయిందని వాటి మరమ్మతులకు ప్రభుత్వం మంజూరి చేసిందన్నారు. నిధులు మంజూరు కృషి చేసి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టార్పాలిన్ల అందజేత

కోనరావుపేట, జూన్ 17 : కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో పలు పేద కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ సిరిసిల్ల సౌజన్యంతో సోమవారం టార్పలిన్ కవర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కుమార్ మాట్లాడుతూ వర్షకాలంలో ఇళ్లపై కప్పడానికి అందజేసినట్లు చెప్పారు. రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిదులు గుడ్ల సునీల్, ప్రభాకర్ రావు, వేణు ఉన్నారు.

ఎస్జీటీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

సిరిసిల్ల రూరల్, జూన్ 17 : రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా పదివేల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఈ పదోన్నతుల్లో భర్తీ చేయడం లేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. సిరిసిల్లలో సోమవారం నిర్వహిం చిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రాథమిక స్థాయి పునాది వంటిదని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. పదోన్నతుల షెడ్యూల్‌లో కామన్ సీనియార్టీని పరిగణలోకి తీసుకొని భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, జిల్లా ఉపాధ్య క్షుడు అంబటి రమేష్, జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా కార్యదర్శులు కోత్వాల్ ప్రవీణ్, జం గిటి రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్

పల్లె దవాఖానా పనులకు సుస్తీ..!

● ఏడాది దాటినా పూర్తికాని భవనాలు ● కథలాపూర్‌లో భూవివాదంతో ప్రారంభంకాని పనులు



దూలూరులో నత్తనడకన సాగుతున్న భవన నిర్మాణ పనులు

కథలాపూర్, జూన్ 17 : సర్కారు వైద్య సేవలు ప్రజల దరి చేర్చాలనే ఉద్దేశ్యంతో నిర్మించతలపెట్టిన పల్లె దవాఖానాల పనులకు సుస్తీ పట్టుకుంది. ఏడాది కిందట మంజూరైన పనులు నత్తనడకన సాగుతుండడంతో నిర్ణీత లక్ష్యం నెరవేరడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదనే కారణంగా కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు విముఖత ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలకు వైద్యం సకాలంలో అందకుండా పోతోంది.

● ప్రారంభం కాని మూడు భవనాల పనులు

మండలంలోని అంబారిపేట, కథలాపూర్, తక్కళ్లపల్లి, సిరికొండ, దూలూరు గ్రామాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కో పల్లె దవాఖానా నిర్మాణానికి రు. 20 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తికాగా కాంట్రాక్టర్లు పనుల పూర్తి కోసం అగ్రిమెంట్లు చేసుకున్నారు. సిరికొండ గ్రామ శివారులో నిర్మించనున్న పల్లె దవాఖానా స్లాబ్ లెవెల్‌లో పనులు నిలిచి పోయాయి. దూలూరులో పిల్లర్ల దశ దాటింది. కథలాపూర్‌లో భూవివాదం కారణంగా నేటికీ పనులే ప్రారంభించలేదు. తక్కళ్లపల్లి, అంబారిపేట గ్రామాల్లో కూడా పనులకు మోక్షం లభించని పరిస్థితి దాపురించింది. కాగా కథలాపూర్‌లో భూవివాదం పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. పల్లె దవాఖానాలు పూర్తిగా అధునాతన పద్ధతిలో డాక్టర్ గదితో పాటు ల్యాబ్ రూం, స్టోర్ రూం, హాల్‌ను నిర్మాణం చేయాలని ఉద్దేశించినా పనుల నత్తనడక వల్ల వైద్య సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ భవన నిర్మాణ పనులను వైద్య ఆరోగ్య శాఖకు సంబంధిచిన మౌలిక వసతుల అభివృద్ధి విభాగం ఇంజనీర్లు పర్యవేక్షిస్తున్నారు.

పల్లె దవాఖానా పనులు పూర్తయితే పల్లె వాసులకు వైద్య సదుపాయాలు అందేందుకు వీలు కలుగుతుంది.

● నిధులు విడుదల కాగానే పనులు వేగవంతం

రాజు, డీఈఈ టీఎస్ఎంఐడీసీ

పనులు నత్తనడకన సాగుతున్న పరిస్థితికి కారణం కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడం. దూలూరు, సిరికొండలో చేపట్టిన పనులకు రికార్డు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. ఇప్పటికీ ప్రారంభం కాని పనులను కాంట్రాక్టర్లతో పూర్తి చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాం. కథలాపూర్‌లో భూవివాదం రెవెన్యూ అధికారులు, వైద్య అధికారులు, గ్రామస్థులతో కలిసి చర్చించి పరిష్కరిస్తాం. నిధులు రాగానే పనులు వేగవంతం చేస్తాం.

భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవాలి

మల్లాపూర్, జూన్, 17 : ప్రజలు భక్తి శ్రద్ధలతో పండుగలను జరుపుకోవడంతో మంచి ప్రవర్తన కలుగుతుందని మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన సోమేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం కొండ కింద సామి వారికి ప్రత్యేక పూజలను కుటుంబ సభ్యులతో కలిసి చేశారు. అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలో బందోబస్తూ నిర్వహించి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని కలిసిన నేతలు

కొడిమ్యాల, జూన్ 17 : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హుస్నాబాదులో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరినట్లు చైర్మన్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యం శంకర్ ఉన్నారు

అంజన్నను దర్శించుకున్న న్యాయాధికారి

మల్యాల, జూన్ 17: మేడ్చల్ న్యాయస్థానం సీనియర్ అడిషనల్ న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ సోమవారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. న్యాయమూర్తి వెంట ఆలయ అధికారులతో పాటు ఏఎస్సై చిలుక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

మండల గోపా అధ్యక్షుడిగా ప్రభాకర్ గౌడ్

పెగడపల్లి, జూన్ 17 : పెగడపల్లి మండల గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ అధ్యక్షులుగా రంగు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నేరెల్ల గంగాధర్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సంఘం నాయకులు సమావేశమై కోశాధికారిగా ఉయ్యాల పరుశరాంగౌడ్, ఉపాధ్యక్షులుగా బండారి అభిలాష్ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, గర్వందుల శేఖర్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సాయికుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా ఉయ్యాల రాజు గౌడ్‌లను ఎన్నుకున్నట్లు మండల సమన్వయ కర్త జిల్లా కోశాదికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబులు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

పెగడపల్లి, జూన్ 17 : పెగడపల్లి మండలంలోని నార్సింహునిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కొత్త రాములు గండెపోటుతో మరణించగా మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి మా నవతా దృక్పదంతో రూ. 5 వేలు ఆర్థిక సాయమందించారు. పేదింటికి చెందిన రాములు మృతితో ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన మల్లారెడ్డి సోమవారం వారి కుటంబ సభ్యులకు సాయమందించారు.

రెండు గ్రామాల్లో పాల ఉత్పత్తిదారుల సంస్థ ఎన్నికలు

గొల్లపల్లి, జూన్ 17 : గొల్లపల్లి మండలం బొంకూర్, అగ్గిమల్ల గ్రామాల్లో పాల ఉత్పత్తిదారుల సంస్థ ఎన్నికలను రూట్ సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బొంకూర్ అధ్యక్షులుగా కనపర్తి అంజిత్ రావు, డైరెక్టర్లుగా సత్యానారాయణరావు, వెంకటేష్, శ్రీనివాస్, వెంకటేష్, సత్యం, వజ్రమ్మ, సురేందర్, చిన్నయ్య తదితరులు ఎన్నికయ్యారు. అగ్గిమల్ల అధ్యక్షులుగా బీసవే జి లక్ష్మీ ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో పది మంది చొప్పున డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలక వర్గాలను పాల ఉత్పత్తిదారుల సంస్థ మేనేజర్ గంద్ర రవీందర్‌రావు, రూట్ సూపర్‌వైజర్లు గంద్ర విజయేందర్ రావు, తిరుమలేష్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.